
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 12 జులై 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణ ఆటో డ్రైవర్లకు కందుకూరు సిఐ నఫీజ్ బాషా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటో కార్మికులు ప్రభుత్వ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. యూనిఫామ్ ధరించాలన్నారు. లైసెన్సు ఆటో ఇన్సూరెన్స్ రికార్డులు విధిగా కలిగి ఉండాలన్నారు. అనంతరం కందుకూరు పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి ఏసు, మల్లికార్జున్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఎ గౌస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ నఫీజ్ బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జి ఏసు, జి శివకుమార్, దినేష్, వెంకటేశ్వర్లు ,టి రాము, ఎం మోహన్ రావు ,ఉప్పు వెంకటేశ్వర్లు ,డానియేలు చెంచు రామయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు



సిఐకి అభినందనలు తెలుపుతున్న నాయకులు

హామీలను అమలు చేయకపోతే

నిరవధిక ఆందోళన

ప్రభుత్వానికి అంగన్‌వాడీల హెచ్చరిక -ముగిసిన 36 గంటల మహాధర్నా



మాట్లాడుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహనాబేగం

ప్రజాశక్తి నెల్లూరు : వైసిపి ప్రభుత్వం అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో నిరవధిక ఆందోళన చేపడతామని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రహనా బేగం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ 36 గంటల ధర్నా మంగళవారం విం మించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కన్నా మెరుగైన వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు. 2020 నుంచి జిల్లాలో అంగన్‌వాడీలకు రావాల్సిన పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలన్నారు. పెన్షన్‌గా వేతనం లో సగ భాగం ఇవ్వాల న్నారు. సర్వీసులో ఉండి మతి చెందిన వారికి వారి కుటుం బంలో ఒకరికి ఉద్యోగం అందజేయాల న్నారు. సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాల న్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు అమ్మఒడి వర్తింపజేయాలని, యూనిఫామ్ పంపిణీ చేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు.ధర్నా ముగింపును పురస్కరించుకుని మానవ హారం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.



ధర్నాకు హాజరైన అంగన్‌వాడీలు

రంగనాయకుల గుడిలో

ఎసిబి సోదాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు నగరంలోని రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంలో ఎసిబి అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. దేవాలయంలో నగదు, బంగారు అదృశ్యమయ్యాయని కొందరు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం ఉదయం నుంచి దేవాలయంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఎసిబి డిఎస్‌పి మోహన్‌రావు, ఆధ్వర్యంలో సిఐలు శ్రీనివాసులు, వేణు, కిరణ్, రమేష్ ఈ దాడులకు నిర్వహిస్తున్నారు. దేవాలయంలో అధికారులు పలు విషయాలను ప్రశ్నించారు. గుడిలోని బంగారం, నగదు, ఇతర ఆదాయం వనరులకు సంబంధించిన లెక్కలు అడిగి తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి కూడా సోదాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు బయటపడలేదు. ఎసిబి అధికారులు గోప్యంగా సోదాలు నిర్వహిస్తున్నారు.

డిగ్రీ పరీక్షలకు

117 మంది గైర్హాజరు

ప్రజాశక్తి -వెంకటాచలం : విఎస్‌యు పరిధిలోని అనుబంధ కళాశాలలో మంగళవారం జరిగిన డిగ్రీ నాలుగో సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 1,420 మంది విద్యార్థులకు గాను 1303 మంది విద్యార్థులకు హాజరు అయినారు. ఈ పరీక్షలకు 117 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ ఆర్ ప్రభాకర్ తెలిపారు.



వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న నారా లోకేష్

వికలాంగులకు పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : యువగళం పాదయాత్ర చారిత్రాత్మక 2వేల కి.మీ. మైలు రాయి చేరుకున్న సందర్భంగా టిడిపి విభిన్న ప్రతిభావంతుల విభాగం నాయకుడు గోనుగుంట కోటేశ్వరరావు ఆధ్వర్యాన యువనేత లోకేష్ దివ్యాం గులకు పరికరాలు పంపిణీ చేశారు. దివ్యాంగులకు ఉపయోగపడే ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, హియరింగ్ మిషన్లు అందజేశారు. పులి వెందులకు చెందిన వీరారెడ్డికి ఈ సందర్భంగా లక్ష రూపాయల ఆర్థిక సాయం చేశారు. మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలి ఇన్ ఛార్జి సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పెరుమాళ్లపల్లికి చెందిన దివ్యాంగుడు జీవన్ కుమార్ రెడ్డి తమకు వచ్చే పెన్షన్ తోపాటు కొంత సొంత డబ్బు కలిపి రూ.5వేల విరాళాన్ని యువనేతకు లోకేష్ అందజేశారు. గతంలో కూడా జీవన్ పార్టీకి విరాళమిచ్చారు. 1998లో తనకు చంద్రబాబు నాయుడు కాలికి శస్త్రచికిత్స చేయించారని, బాబును సిఎంగా చూడాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపాడు. ఈ సందర్భంగా జీవన్‌ను లోకేష్ అభినందించారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలో పాదయాత్ర ప్రవేశించింది. జలదంకి మండలం, రామవరపుపాడు గ్రామస్తులు స్వాగతం పలికారు.

ఎపి జెన్కోలో అగ్ని ప్రమాదం

కార్మికుల్లో తీవ్ర ఆందోళన - ప్రమాదంపై విచారణ జరపాలి -సిఐటియు

ప్రజాశక్తి-ముత్తుకూరు : శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్‌లో మంగళవారం బొగ్గును సరఫరా చేసే కన్వేయర్ బెల్ట్ పై అగ్ని ప్రమాదం జరిగింది. పనులు జరుగుతోన్న సమయంలో ఒక్కసారిగా కన్వేయర్ బెల్ట్ పై అగ్నికీలలు ఎగసి పడడంతో ఒక్కసారిగా కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. అగ్నిప్రమాదంతో ఒక యూనిట్‌లో ఉత్పత్తి ఆగిపోవడమే కాకుండా ఆర్థికంగా కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రమాదం జరిగే దానికి కారణాలు విచారిస్తే కోల్ హేండిలింగ్ చేసే కాంట్రాక్టర్ నాగార్జున ఇంజినీరింగ్ కంపెనీ ఎన్ఇసి అనే కాంట్రాక్టర్ కన్వేయర్ బెల్ట్ ను దాని అనుబంధంగా ఉండే మిషనరీని సరిగా నిర్వహించకుండా కొంతమంది అధికారులను లోబరుచుకొని మామూళ్లు ఇస్తూ చేయడం వలనే ఈ ప్రమాదం జరిగిందని విమర్శలు వస్తున్నాయి. ఎన్ఇసి కంపెనీ ఏళ్ల తరబడి తిష్ట వేసుకుని మెయింటెనెన్స్ పనులను సరిగా చేయక పదేపదే ఏపీ జెన్కోలో ప్రమాదాలకు కారణం అవుతుందని కార్మికులు ఆరోపిస్తున్నారు. కన్వేయర్ బెల్టు యాంగులర్లపై ,బెల్ట్ చుట్టూ బొగ్గు పేరుకొనిపోయి ప్రమాదం పొంచి ఉన్నా జెన్కోలోని సేఫ్టీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ సంఘటనను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు స్పందించడం లేదు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని సిఐటియు కృష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గడ్డం అంకయ్య, గోగుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఒకవేళ కార్మికులు ఉండే చోట గాని ఇటువంటి ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం తీవ్రంగా ఉండేది.ఇప్పటికే ఈ ప్లాంటులో నష్టాలు వస్తున్నాయని, ప్రయివేటీకరణ చేయాలని ప్రభుత్వం ఓవైపు అంటూ ఉంటే కార్మికులు, ఇంజినీర్లు ఏకమై ఆందోళన చేసి లాభాల బాట పట్టించే దానికి చర్యలు తీసుకుంటూ ఉంటే ఇటువంటి కాంట్రాక్టర్ల కక్కుర్తి వలన సంస్థ ఇంకా నష్టాల్లోకి కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఆ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని జరిగిన నష్టాన్ని కాంట్రాక్టర్ దగ్గర నుండి రాబట్టాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సంఘటనపై విచారణ జరపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాతా శిశు సంరక్షణ సేవలపై సమీక్ష

ప్రజాశక్తి -నెల్లూరు
జిల్లాలో మాతా శిశు, సంరక్షణ సేవలు పటిష్టంగా అమలు జరగాలని కలెక్టర్ యం. హరి నారాయణన్, వైద్యాధి . కారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో మాతా శిశు సంరక్షణ సేవల్లో భాగంగా ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో గర్భిణులు, పిల్లల నమోదు, గర్భిణులకు, ఎ.ఎన్.సి చెక్ అప్‌లు, ఐఎఫ్ఎ టాబ్లెట్‌లు, కాల్షియం టాబ్లెట్‌లు, టిటి ఇంజెక్షన్ పంపిణీ నమోదు, హెచ్.బి టెస్టింగ్, ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్‌లు, రక్తమార్పిడులు, హై రిస్క్ గర్భిణీ స్త్రీలు – బర్త్ ప్లానింగ్, రవాణా, అర్హులైన జంట ట్రాకింగ్, చైల్డ్ ఇమ్యునైజేషన్ సేవలు, జననీ సురక్ష యోజన పథకం అమలు తదితర అంశాలపై సమీక్షించారు. వైద్య సేవల అమలుపై కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా శిశు సంరక్షణ సేవలు నూటికి నూరు శాతం పటిష్టంగా అమలు చేయడంతో పాటు సంబంధిత సేవల వివరాలను నిర్ణీత గడువులోగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పెంచలయ్య, డిసిహెచ్‌ఎస్. డా. రమేష్ నాథ్, వైద్య సేవల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'డికెడబ్ల్యు' కళాశాలలో

ప్రపంచ జనాభా దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక డికె డబ్ల్యు బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్లు జిల్లా సెట్నల్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్.ఐ.ఓ డీకే డబ్ల్యు ప్రిన్సిపల్ ఆదోని శ్రీనివాసులు విద్యార్థిని ఉద్దేశించి ప్రసంగించారు. జనాభా పెరుగుదల వలన కలుగు నష్టాలను, నివారణ మార్గాలను విద్యార్థులకు వివరించారు. కె. నాగరాజు కుమారి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సెట్‌నెల్ నెల్లూరు వారి స్త్రీ, పురుష నిష్పత్తిని సమూహం చేయాలని మానవనరులపై అభివద్ధికి దోహదపడాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వి.మహేందర్ రెడ్డి, జిల్లా యువకేంద్రం నెహ్రూ యువ కేంద్రం నెల్లూరు గయాజు డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, మేనేజర్ ప్రసంగించారు. విద్యార్థులతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కరుణకుమారి, ప్రసన్న, భారతి, వెంకటేశ్వర్లు, రవీంద్రనాథ్, కష్ణవేణి, సుబ్బారెడ్డి, పూర్ణచంద్ర కుమారి, శైల కుమారి, జ్యోత్స్న, కష్ణ తులసి పాల్గొన్నారు.



గుట్కా ప్యాకెట్లు చోరీ

ప్రజాశక్తి-గుడ్లూరు : రూ.2.40లక్షల విలువైన 18 పాన్ పరాకు బస్తాలు గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో గుడ్లూరు మండలం, తెట్టు చెట్టు గ్రామానికి చెందిన బాధితుడు వెంకటేశ్వర రాజు గుడ్లూరు పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఎస్ఐ రాములు ఆధ్వర్యంలో పోలీసు బందాలు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. రాజు ఇంటి వెనుక ఉన్న తలుపు గడియ తీసి అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తుతెలియని దొంగలు ఇంట్లో ప్రవేశించి అక్కడ ఉన్న 18 పాన్ బస్తాలు వాహనంలో వేసుకొని పారిపోయినట్లు సమాచారం. ఈ భారీ దొంగతనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాములు తెలిపారు.

పంట నమోదు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచవరంలో మండల వ్యవసాయాధికారి వి రాము అధ్వర్యంలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకురాలు పి అనసూయ వరి, వేరుశనగ పంటను మంగళవారం పరిశీలించారు. ఖరీఫ్ పంట నమోదు కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకురాలు సి హెచ్ రోనీ రెచల్ పంటు నమోదు చేసే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లడుతూ ఖరీఫ్ సీజన్లో పంట వేసిన ప్రతి రైతూ రైతు భరోసా కేంద్రాలలో సర్వే నంబర్, పంట పేరు, విస్తీర్ణం గ్రామ వ్యవసాయ సహయకురాలు దగ్గర రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పొలంలో పంట నమోదు చేసుకోవాలన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం జిల్లా దర్శిలో ఆర్‌టిసి బస్సు ప్రమాదంపై ఆర్‌టిసి నెల్లూరు జోనల్ చైర్ పర్సన్ బత్తుల సుప్రజా రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు , సహాయ సహకారాలందించి ఆదుకోవాలని ఈడి, డిపిటిఒలకి, డిఎంని ఆదేశించారు. ప్రమాద బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

చెత్త సేకరణకు సహకరించాలి

ప్రజాశక్తి -నెల్లూరు
క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో వాహనాలకు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని కమిషనర్ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 47వ డివిజను కోటమిట్ట, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ మంగళవారం పర్యవేక్షించారు. డివిజను పరిధిలో కుక్కల సంచారం ఎక్కువగా ఉందన్న సమస్యపై స్థానికుల ఫిర్యాదును కమిషనర్ పరిశీలించారు. వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక కార్పొరేటర్ రామకష్ణ, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

'యువగళం' విజయవంతం

టిడిపి నేతలు ర్యాలీ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు పూర్తి కావడంతో అందుకు సంఘీభావంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ల ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నుండి నవాబ్ పేట వరకు సంఘీభావ యాత్ర నిర్వహించారు. ముందుగా శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం నెల్లూరు నగర నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు..ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ...యువనేత నారా లోకేష్ పూర్తి చేసిన రెండు వేల కిలోమీటర్ల యువ గళం పాదయాత్ర చరిత్రలో ఒక మైలురాయిలా మిగిలిన ఉందని చీకటి జీవోలు తెచ్చి ఎన్ని అడ్డంకులు సష్టించిన పాదయాత్రను ఆపలేక పోయారని అన్నారు..పాదయాత్ర లో నారా లోకేష్ కు వస్తున్న ప్రజాదారణ చూసి వైసీపీ నాయకుల ప్యాంట్ లు తడిసిపోతున్నాయని, జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర కు ఎన్ని అడ్డంకులు సష్టించినా ప్రజా అభిమానానికి మాత్రం అడ్డంకి సష్టించలేరు అన్నారు..నందమూరి, నారా వారి కుటుంబం మొత్తం రాష్ట్ర ప్రజల కోసం అంకితం అయిపోయారని, ఏ ఊరుకు వెళ్ళినా లోకేష్ కు ప్రజలు బ్రాహ్మ రథం పడుతున్నారని అన్నారు.వైసీపీ కార్పొరేటర్ లు టీడీపీ లోకి రావడానికి క్యూ లో ఉన్నారని, మంచి రోజు చూసి వైసీపీ ను ఖాళీ చేయడం ఖాయమని అన్నారు. వైసీపీ నాయకులు అనీల్ అవినీతి పై అసంతప్తి లో ఉన్నారని,అనీల్ కు టికెట్ లేదని గ్రహించి ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలు ప్రారంభించి ఇళ్లు నిర్మించారని, దేవుడి ముందు దొంగ ప్రమాణాలు చేస్తున్నారని అన్నారు..మాజీ మంత్రి అనీల్ టిడ్కో ఇళ్ళ పై స్టే తీసుకుని రాలేదని దేవాలయం బయట దొంగ ప్రమాణం చేశారని దమ్ముంటే ఇళ్లపై స్టే విషయంలో కానీపాకంలో ప్రమాణానికి సిద్ధమా అని సవాల్ విసిరారు..రాష్ట్ర కార్యదర్శి, నెల్లూరు నగర నియోజకవర్గ పరి శీలకులు కరిముల్లా,నగర అధ్యక్షుడు మామి డాల మధు మాజీ కార్పొరేటర్ ఊచి భువనేశ్వర్ ప్రసాద్ ,కపిల్ శ్రీనివాసులు, కువ్వరపు బాలాజీ,ముప్పల విజేత రెడ్డి, అజయ్ రెడ్డి, ప్రశాంత్,జహీర్ ఉన్నారు.



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : ఈ నెల 15, 16 తేదీల్లో కందుకూరు నియోజకవర్గంలో జరిగే యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కందుకూరు పట్టణంలో మంగళవారం సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం, పలువురు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని కోవూరు రోడ్డు లో గల సాయిబాబా గుడి దగ్గర నుంచి ఆర్టీసీ బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర జరిగింది. ఎన్‌టిఆర్ విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా విధ్వంస పాలన జరుగు తోందని, అన్ని వర్గాల ప్రజలు దోపిడీకి, అవమానాలకు గురవుతు న్నారన్నారు. టిడిపి కుటుంబ సభ్యులు లోకేష్‌ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని, ప్రజలు కూడా ఎదురొచ్చి మద్దతు ప్రకటిస్తు న్నారని శివరాం తెలిపారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందు కూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, రాష్ట్ర కమిటీ నాయకులు చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, కూనం నరేంద్ర, పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, వడ్డేళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ సలాం, చుండూరి శ్రీను, రావుల రవి, ముచ్చు వేణు, పులి నాగరాజు, సవిడి బోయిన వెంకటకష్ణ ఉన్నారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జగనన్న సురక్ష సర్వే కార్యరకమంలో మండలంలోని ఇస్కపాలెం సచివాలయం జిల్లా స్థాయిలో ఆదర్శంగా నిలిచిందని సచివాలయాల ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్ర బాబు పేర్కొన్నారు. మంగళవారం ఇసకపాలెం స చివాలయం పరిధి లోలోని పా పిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలో, మాచర్లవారిపాలెం సచివాలయాల్లో సురక్ష కార్యక్రమాలు జరిగాయి. ఎంపిడిఒ కన్నం హేమలత, ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి టీమ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సురేంద్ర బాబు, వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపిపి స్వర్ణలత, ఇసనాక రమేష్ రెడ్డి ం హాజరయ్యారు. సురేంద్రబాబు మాట్లాడుతూ జగనన్న సురక్ష సర్వే ప్రక్రియలో ఇసకపాలెం 89 శాతంతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. తహసిల్దార్ హమీద్ మాట్లాడారు. జడ్పిటిసి శేషమ్మ, తిరువ ల్లూరు ఈశ్వరయ్య, ఏంబేటి సంధ్యారాణి, తానే తిరుపత య్య, మణి, సర్పంచ్ దువ్వూరు కల్ప న, ఎంపీటీసీ సీనయ్య, దువ్వూరు ప్రకాష్ రెడ్డి, నాయుడు చిన్న సుధాకర్ రెడ్డి చింతల శ్రీనివాసులు ఉన్నారు.

ప్రజాశక్తి- వలేటివారిపాలెం : మండలంలోని అంకభూపాల పురం, చుండి గ్రామ సచివాల యాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో ప్రజలకు 11 రకాల సర్వీసులకు సంబంధించిన సర్టిఫికేట్లు ఉచితంగా పంపిణీ చేశారు. అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ నగదు బదిలీతో పాటు, పథకాలను అందజేస్తుందన్నారు. ఇంకా అర్హత కలిగి, ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా అవకాశం కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్ర మాల్లో ఎంపిపి పొనుగోటి మౌనిక, జడ్పీటిసి ఇంటూరి భారతి, తహశీల్దార్ కెవిబిటి సుం దరమ్మ, పంచా యతీ విస్తరణాధికారి సుమంత్, ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, చుండి సర్పంచ్ ఇరపని సతీష్, మండల జెఎసి కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, మీడియా ప్రతినిధి పరిటాల వీరాస్వామి, చుండి ఎంపిటిసి చౌడబోయిన యానాది, వైసిపి నాయ కులు ఇంటూరి హరిబాబు, ప్రగడ వెంకటేశ్వర్లు, బొమ్మారెడ్డి తిరుపతిరెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



తోటపల్లిగూడూరులో..

ఉలవపాడు : మండలంలోని భీమవరం 1,2 సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భీమవరం ఒకటో సచివాలయంలో ఎంపిడిఒ ఎల్ చెంచమ్మ ,భీమవరం రెండో సచివాలయంలో తహశీల్దార్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జగనన్న సురక్షిత కార్యక్రమం జరిగింది. గత వారం రోజుల కిందట జరిగిన సర్వేలో 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ప్రజలకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి, ఎంపిటిసిలు, గహ సారధులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న దేవకుమార్‌రెడ్డి

బిజెపి విధానాలు తిప్పికొట్టాలి

డిసిసి అధ్యక్షులు 'చేవూరు'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాల కారణంగా దేశంలో ప్రజలకు శాంతి కోల్పోతున్నారని, డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక ఇందిరాభవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ బద్ధంగా నిజాయతీగా కేవలం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే ప్రభుత్వ వ్యవస్థలను తమ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల గొంతు నులిమేందుకు బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు..పెద్ద ఎత్తున అప్పుగా తీసుకున్న బ్యాంకు రుణాలను చెల్లించకుండా దేశం నుంచి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్తులైన నీరవ్ మోడీ,లలిత్ మోడీ తదితరులను చట్టపరంగా శిక్షించలేని ప్రభుత్వాలు బ్యాంకు రుణాల ఎగవేతదారులను ఆర్థిక నేరస్తులను ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి న్యాయస్థానాలను అడ్డుపెట్టుకుని అన్యాయంగా కేసులు పెట్టడం దుర్మార్గమని దుయ్యబట్టారు..నాడు ప్రపంచంలోనే అత్యంత ధనవంతులైన జమీందారు కుటుంబానికి చెందినప్పటికీ ఏ తప్పు చేయకుండా కేవలం భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసినందుకు అత్యధికంగా జైలు జీవితం అనుభవించిన దేశ భక్తులు పండిట్ జవహర్లాల్ నెహ్రూ మొదలు నేడు బీజేపీ నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశం వదిలి పారిపోతున్న ఆర్థిక నేరస్తులను ఎందుకు ప్రభుత్వాలు శిక్షించలేదని ప్రశ్నించినందుకు రాహూల్ గాంధీ వరకు జైలు శిక్షను విధించడం పరిపాటిగా మారిపోయిందని విచారం వ్యక్తం చేశారు.ఈ నెల్ 12 వ తారీకున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నీ జిల్లాలో నుంచి ప్రతీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసును అలాగే సూరత్ కోర్టు విధించిన 2 సంవత్సరాల జైలు శిక్షను వ్యతిరేకిస్తూ మౌనంగా దీక్ష చేపడుతున్నామని ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పై కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి లేళ్లపల్లి.సురేష్ బాబు,పీసీసీ కార్యదర్శి నట్రంభాక.మోహన్,డీసీసీ ఉపాధ్యక్షుడు తలారి.బాలసుధాకర్,అసెంబ్లీ ఇన్‌ఛార్జిలు ఉడతా. వెంకట్రావు,షేక్.ఫయాజ్,దుద్దుకూరు.రమేష్ తదితరులు పాల్గొన్నారు. .

అంకితభావంతో వైద్యసేవలందించాలి : ఆదాల

ప్రజాశక్తి -నెల్లూరు : వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో వైద్యసేవలందించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి మంచిపేరు తీసుకురావాలని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జిజిహెచ్) అభివద్ధి సొసైటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైద్య రంగంపై ప్రత్యేక దష్టి సారించి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. వైద్యులు, సిబ్బంది అంకితభావంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మెడికల్ కళాశాలలో పీజీ సీట్ల పెంపు కోసం కషి చేస్తామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ, రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు, అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉండేలా జిల్లా ప్రభుత్వాసుపత్రిని మెడికల్ కాలేజీ ఆస్పత్రిగా అభివద్ధి చేసేందుకు చర్యలు తీసు కుంటున్నట్లు చెప్పారు. డిఎంహెచ్ఒ పెంచలయ్య, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శిద్దా నాయక్, ఆసుపత్రి అభివద్ధి సొసైటీ కో ఆర్డినేటర్ లక్ష్మీ సునంద, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ ఉమాశంకర్, జిజిహెచ్ కు సంబంధించిన వివిధ విభాగాల హెచ్.ఒ.డి లు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ హరిత రాయబారుల పంచాయతీ పారిశుద్య కార్మికులకు రావాల్సిన వేతనాలను చెల్లించాలని మంగళవారం ఎఐ రేణుకకు సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కార్మికులకు నెల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారమైందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య అధికారిణి కరిష్మా జనాభా దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక జనాభా వల్ల కలిగే నష్టాలను తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ రాజశేఖర్, ఎఎన్ఎం జానకి, ఎంపిహెచ్ ఎ.రామారావు, హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం డాక్టర్ ప్రతిమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఒకరు ముద్దు ఇద్దరు వద్దు అనే నినాదంతో ప్ల కార్డులు చేత పట్టి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోసెస్‌పాల్‌కు సన్మానం

ప్రజాశక్తి-కావలి : కావలి వాసిగా ఉండి, వివిధ పదవులు అలంకరించి, ప్రస్తుతం ఏసిపిగా పదోన్నతి పొంది, స్వగ్రామం వచ్చిన మోసెస్ పాల్‌ను ఆయనమిత్రులు, బంధువులు మంగళవారం ఘనంగా శాలువాలు, పూలమాలవేసి, సత్కరించారు. మోసెస్‌పాల్ ఇటీవల హార్బర్ సబ్ డివిజన్ ఏసిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కావలిలోని ఆయన నివాసంలో స్నేహితులు, శ్రేయోభిలాషులు ఐ.సాయిప్రసాద్, ఎం.బాబూరావు, ఇస్మాక్, ఎం.మోహనరావు, ఎ.కోటేశ్వరరావు, భాస్కర్, డి.శ్యామ్యూల్, మోషే, కేశవరావు, ఎస్.వి.రమణయ్య, ఎం.మాలకొండారెడ్డి, తదితరులు ఆయనను కలిసి అభినందించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి : "ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం" కింద డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి రాజీవ్‌నగర్ పి.హెచ్. సిలో మంగళవారం గర్భిణులకు, బాలింతలకు డాక్టర్ మేఘనాథ్ చౌదరి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ మేఘనాథ్ చౌదరి మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మాతృ మరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈ పథకం ఉద్దేశం అని, గర్భిణులకు అనేక వైద్య సలహాలు ఇచ్చారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్డ మహేందర్‌రెడ్డి, డైరెక్టర్ కనుం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాల కొండారెడ్డి, పిహెచ్‌సి కమ్యూనిటీ ఆర్గనైజర్, సునీత, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. డాక్టర్ రామ్‌సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పోలిక్ సిరప్‌లు కాల్షియం, విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు.

నీటి సరఫరాకు చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి పట్టణంలో ప్రతి ఇంటికి ప్రతిరోజు నీటి సరఫరా చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రంగా ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసి ప్రతిరోజు నీటి సరఫరా చేసేందుకు పైపులైన్ ఏర్పాటుతోపాటు బోర్లు వేసేందుకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశామన్నారు. పట్టణంలో జలజీవన్ మిషన్ ద్వారా రూ.89 లక్షలతో తాగునీటి కష్టాలు తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసులురెడ్డి, డీఈ లక్ష్మణ్‌నాయక్, ఏఈ జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' ర్యాలీ ప్రారంభం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి యువగళం పాదయాత్ర ర్యాలీకి జెండా ఊపారు. మంగళవారం స్థానిక ట్యాంక్ బండ్ నుండి ఉదయగిరి నియోజకవర్గంకు వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో భారీగా తరలిన వాహన కాన్వాయ్‌కు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా మాజీ జెడ్‌పిటిసి కలవల జ్యోతి టెంకాయ కొట్టి వాహనాలను ప్రారంభించగా అనంతరం డీజే ర్యాలీతో బయల్దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర ప్రజల నుండి అపూర్వ ఆదరణ మహిళలు దీవెనలు అందుతున్నాయని అడుగడుగునా నీరాజనం మహిళలు అధిక సంఖ్యలో పడుతున్నారన్నారు. ఈ పాదయాత్ర 2024 నారా చంద్రబాబు నాయుడు సిఎం ఘనవిజయమే నిదర్శనమన్నారు.

30టన్నుల పిడిఎఫ్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని నార్తురాజుపాలెం గ్రామంలో కామాక్షి హోటల్ దగ్గర తనిఖీల్లో భాగంగా 30 టన్నుల లారీ లోడుతో ఉన్న పిడిఎఫ్ బియ్యాన్ని డిఎస్‌ఒ వెంకటేశ్వర్లు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నుంచి కృష్ణపట్నం పోర్టుకు తరలిస్తున్న 30 టన్నుల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకున్నారు. డిఎస్‌ఒ వెంకటేశ్వర్లు, ఎఎస్‌ఒ అంకయ్య, కొవూరు డిటి వాల కోటయ్య, మండల ఆర్‌ఐ వాణిజ్య స్వాధీనం చేసుకున్నారు. వీటిని ఇనమదుగులో ఉన్నటువంటి ఎంఎల్ఎస్ స్టాకు పాయింట్‌కు తరలించారు.

వైసిపిలోకి పలువురు చేరిక




ప్రజాశక్తి-కోవూరు : పట్టణంలోని రాజ్‌ఖలిక్ చెందిన పలువురు టీడీపీ, బీజేపీ నాయకులు వైసీపీలో చేరారు. మంగళవారం రాజ్‌ఖలిక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సమక్షంలో ఇండిపెండెంట్ వార్డు సభ్యురాలు చిట్టమూరి కళ్యాణి, బీజేపీ నాయకులు మాజీ ఎంపీటీసీ కాకుమాని కృష్ణ, బీజేపీ నాయకులు గురుప్రసాద్‌లతో పాటు వారి అనుచరులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసిపి మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, దొడ్డంరెడ్డి నిరంజన్ రెడ్డి, పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపీపీ పార్వతి, రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, శివుని నరసింహులు రెడ్డి, సర్పంచ్ యాకసిరి విజయ, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు ఆర్‌టిసి ఆహ్వానం

ప్రజాశక్తి-కావలి : ఆర్‌టిసి బస్టాండ్‌లలో పక్కా రూములు, ఖాళీ స్థలాలలో వ్యాపారం చేసుకోవడానికి ఉత్సాహమున్న వ్యాపారుల నుండి సీల్డ్ కవర్ టెండర్లను ఆర్‌టిసి ఆహ్వానిస్తుందని మంగళవారం ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాఘవులు పేర్కొన్నారు. కావలి డిపో పరిధిలో కావలి బస్టాండ్‌లో ఒక పక్క రూము, నాలుగు ఖాళీ స్థలాలకు టెండర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. ప్రతిరోజూ దాదాపు 25వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే కావలి బస్టాండ్‌లో ఆశించిన వ్యాపారాభివృద్ధి ఉంటుందని వివరించారు. ఆసక్తి కలిగిన వారు 12వ తేదీ సాయంత్రం 5గంటలలోగా కావలి డిపో కార్యాలయంలో టెండరు ఫారాలు నగదు చెల్లించి పొందాలన్నారు. పూర్తిచేసిన టెండరు ఫారాలను నెల్లూరు రీజనల్ మేనేజర్ కార్యాలయంలో 13వ తేదీ మధ్యాహ్నం 2గంటలలోగా టెండర్ పెట్టెలో వేయాలని డిపో మేనేజర్ వివరించారు. వివరాలకు 7382884216 (సీనియర్ సహాయకులు), లేదా 7382884213 (మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్) లేదా 9959225643 (డిపో మేనేజర్) ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'


సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను, అవసరమైన ధృవీకరణ పత్రాలను అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, ప్రతి ఒక్కరూ ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అరుంధతీయవాడ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పత్రాలను అందజేశారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఈ సచివాలయం పరిధిలో సుమారు 1200 గృహాల్లో వలంటీర్లు, గృహసారథులు, అధికారులు ప్రతీఇంటికి వెళ్లి సర్వే నిర్వహించారని, అందులో భాగంగా 868 ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా వారికి రోజుల వ్యవధిలోనే అందజేసినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజల అభ్యున్నతి కోసం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరువ చేసేందుకు ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా ధృవీకరణ పత్రాలు పొంది వాటితో సంక్షేమ పథకాలకు అర్హత సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.వి శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్ కౌన్సిలర్లు షేక్ మహబూబ్ బాషా, తోకల తిరుపతమ్మ, పుచ్చలపల్లి రాధిక, ఐవి రమణా రెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, కొండా వెంక టేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వర రావు, ఆర్ఐ ఖాసీం, తదితరులున్నారు.

ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా రామస్వామిపల్లి సచివాలయంలో మంగళవారం జగనన్న సురక్ష క్యాంపును ఏర్పాటు చేశారు. కన్వీనర్ సానా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరించి భవిష్యత్ కార్యాచరణ గురించి అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, సర్పంచ్ సంపతి రమణమ్మ, తహశీల్దార్ లక్ష్మీనరసింహం, ఎంఎఒ కిషోర్‌బాబు, స్థానిక నాయకులు మాల్యాద్రి, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని గణేశ్వరపురం పంచాయతీలో మంగళవారం జగనన్న సురక్ష పథకాన్ని ఎంపిడిఒ విజయభాస్కర్‌రావు, తహశీల్దారు సయ్యద్ ఇక్బాల్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం గ్రామంలోని గిరిజనులు తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. ఎస్‌టి కాలనీలో నీటి సమస్య, కరెంటు సమస్య తీవ్రంగా ఉందని త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ మేరకు తహశీల్దారు స్పందించి ఎస్‌టి కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకుని, సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్లమూరి తిరుపతయ్య, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని సిద్ధీపురం సచివాలయంలో తహశీల్దార్ అశోక్, ఎంపిడిఒ గోపి మంగళవారం జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధీపురం, వెంగారెడ్డిపాలెం సర్పంచులు బండ్ల ప్రసూన, ఆనం ప్రసాద్ రెడ్డి పాల్గొని అధికారులతో కలిసి లబ్ధిదారులకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గోపి మాట్లాడుతూ 680 మంది లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, ఇరిగేషన్ ఏఈ కృష్ణ, వెలుగు ఎపిఎం విజయలక్ష్మి, హౌసింగ్ ఏఈ కరీముల్లా, ఆర్ఐ రాజ్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి జలదంకి : అర్హత కలిగి ఉండి ప్రభుత్వ పథకాలు దరి చేరక ఇబ్బందులు పడుతున్న వారికి ఆసరా ఇచ్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపిడిఒ శ్రీధర్ బాబు తెలిపారు. సర్వేలో అప్లికేషన్ ఇవ్వకపోయినా ఇప్పుడు జరిగే సభలో అర్జీ ఇచ్చినా కూడా అర్హతలను బట్టి వారికి ప్రభుత్వ పథకం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం సోమవరప్పాడు సచివాలయం ఆవరణంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కొత్తపాలెం, కృష్ణాపాడు, సోమవరప్పాడు పంచాయతీల పరిధిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమం వైసిపి మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలన్నదే జగనన్న ధ్యేయమని జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ వై.వాణి, ఇరిగేషన్ ఏఈ కె.శివ, ఎంపిటిసిలు వాసుపల్లి లీలావతి, కొత్తపాలెం సర్పంచ్ చేరెడ్డి సుబ్బరత్తమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ బాబు, పంచాయతీ కార్యదర్శులు యు.ప్రభాకర్ (డి.డి.ఒ.) సోమవరప్పాడు పి.హరీష్ కృష్ణాపాడు, జి.అనూష కొత్తపాలెం, విఆర్ఒ బి.రోహిణి, వైసిపి నాయకులు అన్నారెడ్డి చంద్రారెడ్డి, వలంటీర్లు, గ్రామస్తులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని నాగసముద్రం గ్రామ సచివాలయంలో మంగళవారం నియోజకవర్గ కన్వీనర్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 'జగనన్న సురక్ష' కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమానికి సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగనుందన్నారు. జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 1వ తేదీ వరకూ అధికారులు సచివాలయ పరిధిలో క్యాంపులు నిర్వహించి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను జారీ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కలిగిరి మండల అధికారులు, సిబ్బంది, వైసిపి ముఖ్య నాయకులు, కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు, ప్రజలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చి వలంటీర్ల ద్వారా ప్రజల వద్దకే పాలను చేస్తున్న ఏకైక ప్రభుత్వం అని విశ్వనాథరావుపేట సర్పంచ్ గండూరి మంజుల పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట సచివాలయం-2లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్, ఎంపిడిఒ వెంకట సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గండూరి మంజుల మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం అన్ని వాగ్దానాల నిలబెట్టుకున్న ప్రభుత్వమని, ప్రజలకు అవసరమైన అన్ని పథకాలను తీసుకువచ్చిన ఏకైక ప్రభుత్వం అని, జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన అన్ని రకాల రకాల ధ్రువీకరణ పత్రాలను రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగనవసరం లేకుండా వారి ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం అని, ఈ పథకాలు ద్వారా అన్ని రాష్ట్రాల సిఎంలు మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని లా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పెండ్లి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి ఏకే సుందర్ రాజ్, మద్దిబోయిన పద్మమ్మ, నిర్మల్, వార్డు సభ్యులు బొంత సుధీర్, భారతి, పంచాయతీ కార్యదర్శి చైతన్య, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు సింగనపల్లి గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తహశీల్దార్ ఆనందరావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మస్తాన్ ఖాన్ మంగళవారం నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పొంగూరు గ్రామ సచివాలయంలో కులం, ఆదాయం, ఫ్యామిలీ మెంబర్, రేషన్ కార్ సంబందించి 645మంది, సింగనపల్లి 764 లబ్ధిదారులకు సమస్యలను గుర్తించి ధ్రువీకరణ పత్రాలను అధికారులు అందజేశారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, వైసిపి మండలం మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, ఎంపిటిసిలు రాచాల, కొండారెడ్డి, గీత, సర్పంచ్ గంగినేని రవీంద్రబాబు, చంద్ర నారాయణస్వామి, గంగినేని శ్రీనివాసులు, పొంగూరు సుధాకర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, వైసిపి నాయకులు ఉర్లగంటి శ్రీనివాసులురెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్న సంక్షేమ పథకాలు అందని వారికి జగనన్న సురక్ష పథకం వరం లాంటిదని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం గుడినేరవ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామ, వార్డు, సచివాలయంలో ప్రతి కుటుంబంలోని పౌరులకు 11 సర్వీసుల వినతులు ప్రజల వద్ద నుండి స్వీకరించి వారికి ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జగదీష్ బాబు, ఎంపిడిఒ మల్లికార్జున, సర్పంచ్ కొల్లుబోయిన కృష్ణ, మాజీ సర్పంచులు అంబటి సుబ్బారెడ్డి, బాలిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'యువగళం'కు బ్రహ్మరథం



ప్రజాశక్తి-జలదంకి : టిడిపి యువనేత నారా లోకేష్ బాబు చేస్తున్న యువగళం పాదయాత్ర మంగళవారం జలదంకి మండలంలోకి చేరుకున్న సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మండలంలోని రామవరప్పాడు పొలిమేర వద్ద టిడిపి ఉదయగిరి నియోజకవర్గం మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో టిడిపి మండల నాయకులు మండల అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు పూనూరు భాస్కరరెడ్డి, టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు వంటేరు జయచంద్ర రెడ్డిలు పూలబొకేలతో స్వాగతించారు. మండలం నలుమూలల నుంచి టిడిపి నాయకుల ఆధ్వర్యంలో వచ్చిన కార్యకర్తల అభిమానులు లోకేష్ బాబుకు బ్రహ్మరథం పట్టారు. రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర బారులు తీరి లోకేష్ బాబును చూసేందుకు వేచి ఉన్నారు. లోకేష్ బాబు రాకతో జలదంకి మండల టిడిపిలో నూతన ఉత్తేజం నెలకొంది. రామవరప్పాడు సెంటర్లో సర్పంచ్ ఉన్నం రవి దంపతులు లోకేష్ బాబుకు స్వాగతం పలికారు. మాజీ ఎంపిపి ప్రముఖ పారిశ్రామికవేత్త కావ్య కృష్ణారెడ్డి కావలి నుంచి పాదయాత్రలో రామవరప్పాడు వరకు వచ్చారు. కావ్య కృష్ణారెడ్డిని చూసిన పలు మండలాల నాయకులు కార్యకర్తలు కావ్యను పలకరించారు. పాదయాత్ర అంతా ఎంతో ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి చైర్మన్ చంచల్ బాబు యాదవ్, బొల్లినేని తనయులు కార్తీక్, ధనుష్, మండల నాయకులు కంచర్ల వినోద్ నాయుడు, పచ్చ పెంచల నాయుడు, నియోజకవర్గం ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి సుధీర్ బాబు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు జలదంకి మండలం ఏగూరి రఘు, ఆర్.ఎం.పి డాక్టర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' 2వేల కిలోమీటర్లు పూర్తి



ప్రజాశక్తి-కావలిరూరల్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మరో మైలురాయిని చేరుకుంది. జనవరి 27న కుప్పం నుంచి ప్రారంభించిన పాదయాత్ర మంగళవారం కావలి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తపల్లి తెలుగు యువత ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని, పైలాన్‌ను లోకేష్ ఆవిష్కరించారు. అంతే కాకుండా టిడిపి అధికారంలోకి రాగానే అదే గ్రామంలో ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తామంటూ మరో శిలాఫలకాన్ని కూడా లోకేష్ ఆవిష్కరించారు. 400 రోజులు, 4వేల కిలోమీటర్ల పాదయాత్రలో భాగంగా 2వేల కిలోమీటర్ల మైలురాయిని కావలి నియోజకవర్గంలో కొత్తపల్లి గ్రామం వద్ద పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తపల్లిలో గ్రామస్తులతో మంగళవారం నారా లోకేష్ రచ్చబండ నిర్వహించారు. స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం రచ్చబండను చేపట్టారు. అనంతరం వికలాంగులకు ఉపయోగపడే ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, హియరింగ్ మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వెంకటగిరి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మలేపాటి సుబ్బానాయుడు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత కావ్య కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూరగాయల ధరలను తగ్గించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కావలి

కావలిలో విపరీతంగా పెరిగిన కూరగాయల ధరలను అదుపు చేయాలని మంగళవారం సిపిఎం నాయకులు రైతు బజార్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య మాట్లాడుతూ కూరగాయల ధరలు పెరిగి సామాన్యులు కొని తినలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలను తగ్గించకుండా మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. ఇది చాలా దారుణమని, పెరిగిన ధరలతో ప్రజలు కొని తినలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. ఇప్పటికే అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు ఛార్జీలు పెరిగాయన్నారు. కూరగాయల ధరలు పెరిగినందువల్ల ప్రజలకు మోయలేని భారమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాల మీద భారాలు మోపడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన కూరగాయల ధరలతో పాటు పెరిగి ఉన్న నిత్యావసర వస్తువుల ధరలను కూడా అదుపు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, నాయకులు తలపల రత్నం, కే.జాన్, జి.మధుసూదన్‌రావు, భోగిశెట్టి కృష్ణయ్య, వీసం బాబురావు, కార్యకర్తలు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

ఎన్‌సిసి సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని పాతవూరు ఉన్నత పాఠశాల 2021-23 బ్యాచ్ ఎన్‌సిసి కేడెట్స్ 34 మంది విద్యార్థులు " ఏ " సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ మంగళవారం సర్టిఫికేట్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పద్మతులసి, ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలీ, ఆర్మీ సిబ్బంది హవల్దార్ బ్రిజ్జిపల్ రాణా, సుబేదార్ జగ్‌మోహన్ సింగ్, తోకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి-ఉదయగిరి

వలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి పేదల పాలిటి పెన్నిధిగా, పేద ప్రజల దీవెనలు అందుకుంటున్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ విమర్శించడం తగదని జిల్లా వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్థాని, ఉపసర్పంచ్ ముత్తుజ హుస్సేన్ పేర్కొన్నారు. తక్షణమే వలంటీర్లకు క్షమాపణ చెప్పాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNERI
M.C.O.P. NO.650 OF 2019

Mohan ......Petitioner
Vs
1) Rosi Reddy
2) The United India Insurance Co.Ltd.
......Respondents

To
Rosi Reddy, S/o Pulla Reddy,
Kothuru Anantha Sagaram Mandal,
Nellore, Andhra Pradesh - 524 002.
.....1st Respondent

PAPER PUBLICATION

Please take notice that the above M.C.O.P. NO.650 OF 2019 have been posted for your appearance 18/07/2023 at 10.30 A.M before the Hon'ble Additional Subordinate Judge at Ponneri. Hence, you (or) your Pleader to appear before the Hon'ble Additional Subordinate Judge at Ponneri on that day. Failing which you will be set Ex-Parte and the case will be decided on merits.
Hg Date; 18.07.2023

MSLR ASSOCIATION
G. LOGU, M.A., B.L.,
S. SUTHISH, B.Com., L.L.B.,
Counsel for Petitioner

CHANGE OF SURNAME

I, DHAKA RAMANA REDDY (Old Name) son of DAKA SUBBA REDDY, Resident of D.No 11-31-113, Pullareddy Nagar, KAVALI Town, SPSR Nellore Dt., is hereby declare that I have changed my surname as
DAKA RAMANA REDDY
(New Name)
hereafter call all purpose in future.

In the Court of the IV[th] Addl. District Judge : Nellore
O.S.No.148 / 2017

1. V. Venkata Siva Kameswara (died) and 4 others ... Plaintiffs
Vs
1. Parisina Ramaiah (died) and 5 others ... Defendants

Notice to 3rd Defendant

Parisina Vara Prasad, S/o **Parisina Ramanaiah,** Door No.18-44, Masjid Street, Balaji Nagar, Nellore City.

పై నెంబరు కేసులో వాదులు మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే31-7-2023దిన** వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎల్.వి.ఆర్. ప్రసాద్
వాదులు తరపు న్యాయవాది,
నెల్లూరు, సెల్: **85001 07777**

NOTICE
UNDER ORDER 21, RULE 22 of C.P.C.
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : కందుకూరు
E.P.NO. 3/2022
O.S.NO. 115/2013

తెలపనేని చంద్రమౌళి ... DHR
VS
బెజవాడ ప్రమీల DIED
మరియు వగైరాలు ... JDRs

టు,
R3.**బెజవాడ అభిలాష్,** S/o లేటు **వెంకటేశ్వర్లు,**
R/o శామీరాపాలెం అలియాస్ కూనీ పాలెం గ్రామం, వలేటివారిపాలెం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబర్లో డి.హెచ్.ఆర్. బెజవాడ ప్రమీలపై డిగ్రీ పొంది ఉన్నారు. పై డిగ్రీని అమలు చేసుకొనుటకై మీకున్న అభ్యంతరములను తెలియచేయుటకు శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డరు చేసినారు. కాబట్టి వాయిదా రోజు అనగా **తేదీ: 17-7-2023 న ఉదయం 10:30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కాని, న్యాయవాది ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు చేసుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. కాబట్టి తెలియపరచడం అయినది.

వాయిదా తేదీ: 17-7-2023

చిట్టిబోయిన రాఘవేంద్రరావు,
డి హెచ్ ఆర్ తరపు న్యాయవాది

హెచ్చరిక నోటీసు

నా కక్షిదారుడైన **అరవింద్ కుమార్ పి షా** తండ్రి **పుఖ్ రాజ్ జైన్,** డోరు నెం.13-194 రు, మంగలివీధి, రామ్ గుడి దగ్గర, కాపువీధి, నెల్లూరు నగరం అను వారు ఇచ్చిన వివరముల మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **బచ్చల అనసూయమ్మ,** భర్త లేట్ **మధుసూదన్ రెడ్డి,** మంగలివీధి, రామ్ గుడి దగ్గర, కాపువీధి, నెల్లూరు నగరం అను వారి వద్ద నుండి **తే30-12-2021దిన** విక్రయ అగ్రిమెంటు చేసుకొని అడ్వాన్సుగా కొంత పైకమును ఇచ్చివున్నారు. మిగతా విక్రయ ధనం తీసుకొని రిజిష్టరు చేయమని సదరు **బచ్చల అనసూయమ్మ**ను పలుమార్లు కోరగా ఆమె నిరాకరించినందున నా కక్షిదారుడు నెల్లూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో **O.S.No.570/2023** అను దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని ప్రతివాది అయిన **బచ్చల అనసూయమ్మ** ఇతరులకు పరాధీనములు చేయకుండా ఇంజంక్షన్ పిటిషన్ **I.A.No. 258/2023 ను** దాఖలు చేసియున్నారు. సదరు దావా మరియు ఇంజంక్షన్ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నవి. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని గురించి **బచ్చల అనసూయమ్మ**తో ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు, క్రయ విక్రయములు జరిపిన అవి చెల్లనేరవు, అవి నా క్లయింట్‌ను బద్ధగించవు. అట్లు అతిక్రమించిన యెడల అట్టి వారిపై నా క్లయింట్ తీసుకొనబోవు చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రి॥డి॥ యిలాకా నెల్లూరు స॥రి॥లో చేరిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన నెల్లూరు నగరం, నాయీ బ్రాహ్మణ వీధిలోని డోరు నెం. 13/194 రుకు సంబంధించి 13 అంకణములా 45 చ॥అ॥లు లేక 109 చ॥గ॥ల స్థలము ఇందులోని క్రింది భాగం 576 చ॥అ॥ల ఆర్.సి.సి. మిద్దె యిల్లున్నూ, పై భాగం 513 చ॥అ॥ల ఆర్.సి.సి. మిద్దె యిల్లు స్థలము వగైరాలకు **హద్దులు: తూర్పు:** బచ్చల శ్రీనివాసులు రెడ్డి ఉమ్మడి గోడ, **దక్షిణం:** దారి, **పడమర :** గాలి చిరంజీవి, భాస్కర్ వగైరాల యిల్లు, ఉత్తరం: రోడ్డు, యీ హద్దులలోని 13 అంకణములా 45 చ॥అ॥లు లేక 109 చ॥గ॥ల స్థలము ఇందులోని క్రింది భాగం 576 చ॥అ॥ల ఆర్.సి.సి. మిద్దె యిల్లున్నూ, పై భాగం 513 చ॥అ॥ల ఆర్.సి.సి. మిద్దె యిల్లు ఈ యింటికి అమర్చిన తలుపులు, ద్వారబందనములు, కిటికీలు, అరమరలు, పై కప్పు సామానులు, అడుగు స్థలం, కరెంటు మీటరు, డిపాజిట్టు, వైరింగు ఇందుకు సంబంధించిన రాకపోకల వగైరా యావత్తు ఈజ్‌మెంటు హక్కులతోటి.

షేక్ సన్నేసాహెబ్, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా,
బారకాసు, నెల్లూరు, సెల్: **93466 01446**

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : GUDUR
S.O.P.No. 95 / 2023

1. **Syed Afroji Begum,** W/o **Allah Bakshu,** R/o Kalichedu Village, Sydapuram Mandal, SPSR Nellore District.
2. **Syed Sailabanu,** D/o **Allah Bakshu,**
3. **Syed Areef,** S/o **Allah Bakshu,** 2 and 3 being minors, Rep.by their mother next friend and guardian 1st petitioner herein - Petitioners
Vs.
Nil - Respondent

జనరల్ నోటీసు

పై నెంబరున 1వ పిటిషనరుకు భర్త, 2, 3 పిటిషనర్లకు తండ్రి గారైన సయ్యద్ అల్లాభక్షు గారు కలిచేడు గ్రామంలోని M/s కళ్యాణ రామ మైకా మైన్ కంపెనీలో పనిచేస్తూ **తే25-09-2021 దిన** చనిపోయినందున, అతనికి రావలసిన డెత్ బెనిఫిట్స్‌ను రీజనల్ ఆఫీస్, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్, కడప వారి వద్ద నుండి తీసుకొనుటకు గాను వారసత్వపు సర్టిఫికేట్ మంజూరు చేయమని కోరుతూ పైన తెలిపిన కోర్టులో పైపిటిషనర్లు **S.O.P.No. 95/2023** ను దాఖలు చేసి యున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే17-07-2023ది న ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

టి. చంద్రశేఖర్ రావు
పిటిషనర్లు తరపు అడ్వకేట్, గూడూరు.

'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి సచివాలయం పరిధిలో మంగళవారం కోనసముద్రం, ఖాన్ సాహెబ్ పేట గ్రామాల్లో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచ్ రేవూరు సుప్రజ, గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోనంకి శ్రీనివాసులు నాయుడు, గంగినేని రవీంద్రబాబు నారాయణస్వామి, గంగినేని శ్రీనివాసులు, బేరి రామ్మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మల్లవరపు మోహన్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : గడప గడపకు మన ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఒక బహత్తర కార్యక్రమమని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కొనియాడారు. మండలంలోని కొత్త వంగల్లులో 84 వేల గడపలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, సర్పంచ్ సింధు, ఉప సర్పంచ్ చక్కా శైలజ, ఎంపీటీసీ ఎన్ ప్రసాద్, నాయకులు చక్క మనోహర్ బాబు, మూల వెంకటేశ్వర్లు, శూలం హరిబాబు, మాల్యాద్రి, బొర్రయ్య పాల్గొన్నారు.

లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజాశక్తి-నెల్లూరు

యువ గళం పాద యాత్ర మంగళ వారంతో 2వేల కిలో మీటర్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వేదయ పాలెం సెంటర్లోని భవిష్యత్తు తరాల నాయకుడు నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి సాబీర్ ఖాన్, రాష్ట్ర యువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, స్థానిక నాయకుడు గాలజు శివ, చారి రమేష్ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌పై నుంచి జారిపడి మహిళ మృతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : ట్రాక్టర్‌పై నుండి జారిపడి మహిళకు తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో చోటు చేసు కుంది. ఉపాధి హామీ పని నుండి తిరిగి ఇంటికి చేరుకునే నేపథ్యంలో ఓ వ్యక్తి ట్రాక్టర్‌పై నివాసానికి చేరుకునే సమయంలో షేక్ హబీబా (38) ట్రాక్టర్‌పై జారిపడి తీవ్ర గాయాలయ్యా యి. వైద్యం కోసం నెల్లూరుకి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

In the Court of the I Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 56 / 2021

Saraswati Lakshmi - Petitioner
Vs
1. **Pasupuleti Indira** and 14 Others - Respondents

Notice

To,
R13. Mahesh Madaparti, S/o **not known,** Resident of Madapartivari Street, Nellore City
R14. Musunuri Koteswara Reddy alias **Babu Reddy,** S/o unknown, Doing Tailor in Padugupadu, Kovur Mandal, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు పై తెలిపిన కోర్టులో ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో మీకు నోటీసు నిమిత్తం **తే20-07-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

డి. పేరిరెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.